ఎల్లమ్మతల్లి దయతో ప్రజలు చల్లగుండాలె

సిద్దిపేట రూరల్, మే 22: ఎల్లమ్మతల్లి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని వెంకటాపూర్‌లో నిర్వహిస్తున్న ఆలయ వార్షికోత్సవంలో బుధవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పరామర్శ : పెద్దలింగారెడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతిచెందగా హరీశ్‌రావు పరామర్శించారు. భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వెంకటాపూర్‌లో ఎల్లమ్మతల్లికి మొక్కుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, మే 22 : సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలో జరుగుతున్న పోచమ్మ ఉత్సవాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని.. అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావును ఎన్సాన్‌పల్లి గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.

చిన్నకోడూరులో..

చిన్నకోడూర్, మే 22: మండలంలోని మాచాపూర్, చిన్నకోడూరు గ్రామాల్లో జరుగుతున్న పలు దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు చిన్నకోడూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామని శ్రీనివాస్, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, కోఆపరేటీవ్ సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, ఎంపీటీసీల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేశ్‌చంద్ర, ఎంపీటీసీ శారద, యమున, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎన్సాన్‌పల్లిలో పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

మాచాపూర్‌లో పూజలు చేస్తున్న హరీశ్‌రావు

నేడు అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

హుస్నాబాద్‌టౌన్ మే 22: హుస్నాబాద్ పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర పురస్కరించుకుని గురువారం పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి ఉదయం తొమ్మిది గంటలకు పట్టువస్త్రాలు సమర్పిస్తామని, ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సీజ్ చేసిన ఇసుక వేలమెప్పుడు ?

మద్దూరు (ధూళిమిట్ట), మే22: మద్దూరు మండలంలో మూడు నెలల క్రితం కొంత మంది అక్రమంగా వివిధ వాహనాల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్న క్రమంలో పోలీసులు పట్టుకొని స్థానిక తహసీల్దార్‌కు అప్పగించారు. తహసీల్దార్ స్వాధీనం చేసుకున్న సుమారు 5ట్రాక్టర్ల ఇసుకను తహసీల్ కార్యాలయం ముందు నిల్వ చేశారు. ఇప్పటికే ఆ ఇసుకలో కొంత మాయమైనట్లు తెలుస్తుంది. నిల్వ చేసిన ఇసుకకు అధికారులు ఇప్పటి వరకు వేలం నిర్వహించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి స్వాధీనం చేసుకున్న ఇసుకకు వేలం నిర్వహించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

మిరుదొడ్డి తహసీల్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, మే 22 : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తానని మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు అన్నారు. రైతులు పండించి దొడ్డు వడ్లకు రూ.5 వందల బోనస్, రైతు భరోసా కింద ఎకరానికి రూ.7,500 చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే బీఆర్ఎస్ తరపున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు సూకురి లింగం, బాపురెడ్డి, సత్యనారాయణ, గొల్ల రాములు, బాబు, బైరయ్య, మల్లయ్య, మల్లేశం, కుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

పట్టభద్రులు రాకేశ్‌రెడ్డికి మద్దతివ్వాలి

చేర్యాల, మే 22 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి గ్రాడ్యుయేట్స్ మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ కోరారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో నాయకులు పట్టభద్రులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.గ్రాడ్యుయేట్స్ ఓటు అడిగే హక్కు తీన్మార్ మల్లన్నకు లేదని మీడియా పేరిట అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించి ఒక పార్టీకి కొమ్ము కాస్తున్నట్లు ఆరోపించారు.విజ్ఞులైన విద్యావంతులు ఆదర్శవంతమైన తీర్పు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడురు బాలరాజు, వికలాంగుల గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టు మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్నెపల్లి చంద్రం పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న జింకల పర్వతాలుయాదవ్ తదితరులు

మట్టి అక్రమ రవాణా

పట్టించుకుని టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ, మైనింగ్‌శాఖల అధికారులు

జేసీబీతో టిప్పర్‌లో మట్టి నింపుతున్న డ్రైవర్

చేర్యాల, మే 22 : మండలంలోని పెద్దరాజుపేట నుంచి చేర్యాల పట్టణానికి అనుమతి లేకుండా మట్టిని పలువురు వ్యాపారులు అక్రమంగా రవాణా చేస్తున్నారు.గత కొంత కాలంగా చేర్యాల ప్రాంతంలో మట్టి, ఇసుక అక్రమంగా రవాణా అవుతున్నా వాటిని నియంత్రించాల్సిన స్పెషల్ టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మట్టి వ్యాపారులు మైనింగ్, ఐబీ, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించకుండా మట్టిని ప్రత్యేక వాహనాల ద్వారా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తున్నారు. బుధవారం పెద్దరాజుపేట గ్రామ వ్యవసాయ పొలాల నుంచి మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న విషయం బయటకు పొక్కడంతో మట్టి తీస్తున్న ప్రదేశం నుంచి జేసీబీ, టిప్పర్లను తీసుకుని వెళ్లిపోయారు.గ్రామం నుంచి టిప్పర్లలో మట్టి నింపుకుని ప్రయాణిస్తున్న వాహనాలను పలువురు గ్రామస్తులు సైతం వాటిని నిలిపి అక్రమ రవాణా బండ్ చేయాలని డిమాండ్ చేసినా వారు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖ అధికారులు మట్టి రవాణా నిలిపివేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భక్తుల కొంగు బంగారం

- నేటి నుంచి హుస్నాబాద్ 'శ్రీ రేణుకా ఎల్లమ్మ' జాతర
- హుస్నాబాద్ నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి తరలిరానున్న భక్తులు

హుస్నాబాద్, మే 22: ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు దేవాలయం ముస్తాబవుతోంది. భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరుగాంచిన రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో జాతర నెల రోజులపాటు జరగనున్నది. ప్రతి సంవత్సరం వైశాఖ పౌర్ణమి నాడు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల నిర్వహణకు ఆలయకమిటీతో పాటు దేవాదాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. హుస్నాబాద్ పట్టణం, మండలం నుంచే కాకుండా సిద్దిపేట, కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులు కుటుంబంతో సహా వచ్చి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయం ఆవరణలోనే వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేసి ఒకరోజు నిద్ర చేసి వెళ్లిపోతుంటారు. కాకతీయుల కాలంలో హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ దేవాలయ నిర్మించబడిందని చరిత్రకారులు చెప్తున్నారు. దేవాలయంతో పాటు ఈ ప్రాంతంలోనే పేరుగాంచిన అతిపెద్ద చెరువును కూడా నిర్మించి దానికి ఎల్లమ్మచెరువుగా నామకరణం చేశారని ప్రతీతి.

హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ దేవాలయం

నేటి నుంచి ఎల్లమ్మ జాతర ప్రారంభం

ఈ నెల 23వ తేదీ నుంచి నెల రోజుల పాటు జరిగే రేణుకా ఎల్లమ్మజాతర ఉత్సవాలకు ఆలయ కమిటీతో పాటు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎంతో మహిమ గల అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా మంగళవారం, శుక్రవారం, ఆదివారాల్లో భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఈ నెల 23వ తేదీన ఘటముతో ఆలయ ప్రవేశం ఉంటుంది. అమ్మవారి కల్యాణోత్సవం జరుగుతుంది. అప్పటి నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. జూన్ 22వ తేదీ శనివారం జ్యేష్ట పౌర్ణమితో జాతర ముగుస్తుంది.

ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోవద్దు

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

చేర్యాల, మే 22 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్ల పై నల్లగొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారితో పాటు ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, ఏఆర్‌వోలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఉప ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకులు మాత్రమే వినియోగించాలన్నారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున పట్టభద్రుల ఎన్నికలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రదర్శించాలన్నారు. ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు.జనగామ అసెంబ్లీ నియోజవకర్గం పరిధిలోని సిద్దిపేట జిల్లాలో చేర్యాల,మద్దూరు, ధూళిమిట్ట, కొమురవెల్లి మండలాల్లోని 4679 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు ఐదు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.మన చౌదరి, సిద్దిపేట సీపీ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి, హుస్నాబాద ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ శ్రీను పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యం, డీసీఎం వ్యాన్ పట్టుకున్న సీఐ శ్రీను, సిబ్బంది

చేర్యాల, మే 22 : మండలంలోని పెద్దరాజుపేట గ్రామ శివారులో డీఎసీఎం ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్న 41 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని చేర్యాల సీఐ శ్రీను మంగళవారం రాత్రి పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే పెద్దరాజుపేట గ్రామ శివారులో నూనె వెంకట్ అనే వ్యక్తి డీసీఎంలో రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి బియ్యం, వ్యాన్ పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలు చేపడితే 100 లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

భాగ్యరెడ్డివర్మకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న డీజీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

గజ్వేల్, మే 22: స్త్రీ విద్యకు పునాది వేసిన తొలి సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డివర్మ అని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. బుధవారం భాగ్యరెడ్డివర్మ జయంతి సందర్భంగా గజ్వేల్‌లోని అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు నిరాకరించిన స్త్రీలకు 25 పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించిన సామాజిక విప్లవకారుడు అన్నారు. అనంతరం మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్ల య్య, మల్లయ్య, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండ, బ్యాగరి వేణు, గౌసోద్దీన్, స్వామి, కనక స్వామి, పాల్గొన్నారు.

కార్మికులు లేబర్ కార్డు పొందాలి

సిద్దిపేట టౌన్,మే 22: కార్మికులు తప్పకుండా లేబర్ కార్డు పొందాలని సిద్దిపేట అడిషనల్ జునియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్ సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల కోసం బుధవారం కోర్టు సమావేశం మందిరంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కార్మికుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక పథకాలు ఉన్నాయన్నారు.కార్యక్రమంలో న్యాయసేవాధికార అధికారులు బాలయ్య, శ్రీకర్‌రెడ్డి, నిరేటి వెంకటేశ్, రాజిరెడ్డి, సిబ్బంది మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శ్రావణి

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కొమురవెల్లి, మే 22: పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల మండలాధ్యక్షుడు బ్రహ్మండ్లపల్లి పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి సీఐటీయూ నాయకులు హాజరయ్యారు. అనంతరం ఎంపీడీవో కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తాడూరి రాజలింగం, డి.సాయిలు, మల్లేశం, పుష్ప,యాదగిరి, కనకరాజు, కనకయ్య, భాను, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

గజ్వేల్, మే 22: అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తయ్యేలా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య సూచించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని సంగాపూర్, లింగారాజ్‌పేట, సంగుపల్లి పాఠశాలల్లో జరుగుతున్న కరెంట్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు ఇతర మరమ్మతు పనులను పరిశీలించారు. నిర్దేశించిన సమాయనికి పనులు పూర్తిచేసి పాఠశాలలను అందుబాటులో తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఈ కిష్టన్న పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న కమిషనర్ నర్సయ్య

రోడ్డు నిబంధనలపై అవగాహన

గజ్వేల్, మే 22: వాహనదారులు తప్పకుండా రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడుపాలని ట్రాఫిక్ సీఐ మురళి సూచించారు. బుధవారం ప్రజ్ఞాపూర చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడుపొద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్లరాదని అలా వెళ్తే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ మురళి

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

సిద్దిపేట టౌన్,మే 22 :నిరుపేద విద్యార్థి చదువుల కోసం వాసవి సరస్వతి పథకంలో భాగంగా వాసవి ఇంటర్నేషనల్ ద్వారా బుధవారం రూ.25 వేల ఆర్థిక సహకారం అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వాసవి ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, గంప కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్, రవి, హరికిరణ్, అంజన్న, విశ్వం,శివ, దుర్గయ్య,శ్రవణ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేస్తున్న వాసవి క్లబ్ నేతలు

కూలీలకు ఉపాధి కల్పించాలి

కోహెడ, మే 22: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొక్కుల కీర్తి అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే పరివేద ఎంపీటీసీ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గొర్రెల యూనిట్లకు డబ్బులు తీసుకొని ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. ఉపాధి హామీ పథకంలో నూతన పథకాలు ప్రవేశపెట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎంపీటీసీలు పలు ప్రశ్నలు సమాధానాలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడ్కల రాజిరెడ్డి, ఎంపీటీసీలు జాగిరి కుమారస్వామి, కోనే శేఖర్, ఖమ్మం స్వరూప, పూల విజయ, కొడముంజ మల్లవ్వ, బోయిని నిర్మల, సుతారి కల్యాణి, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కీర్తి

స్నేహితుడి ఇంటి నిర్మాణానికి చేయూత

హుస్నాబాద్‌టౌన్, మే 22: చిన్ననాడు తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు ఇంటిని నిర్మించుకునేందుకు పడుతున్న బాధలు తెలుసుకున్న తోటి స్నేహితులు ఇంటి నిర్మాణానికి చెందిన సామగ్రిని అందించి చేయూతగా నిలిచారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఎగ్గోజు కనకయ్య పేద కుటుంబానికి చెందిన వాడు. పెంకుటిల్లు గాలివానకు కూలిపోవడంతో ఇంటిని నిర్మించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 1989-90 టెన్త్ స్నేహితులు ఇంటినిర్మాణానికి సంబంధించిన రేకులతోపాటు పలు సామగ్రిని కనకయ్య కుటుంబానికి బుధవారం అందించారు. 1989-90 బ్యాచ్‌కు చెందిన పదోత రగతి స్నేహితులు పిట్టల రమేశ్, ప్రతాపగిరి శ్రీనివాస్, జెరిపోతుల సంజీవ్, తాజ్‌పాషా, గాజుల మహేశ్, పెట్టుగడి శ్రీనివాస్, పద్మనాభం, దేవసాని సంపత్‌రెడ్డి, గాలిపెల్లి రమణ్‌బాబు, చంద్రమౌళి పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కూలీలకు రూ.300 చెల్లించాలి

ముస్త్యాలలో కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

చేర్యాల, మే 22 : ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ప్రభుత్వం రూ.300 నిర్ణయించి ఇవ్వకపోవడం శోచనీయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్‌మావో అన్నారు.మండలంలోని ముస్త్యాల లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రదేశంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మిక సంఘం నాయకులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వెంకట్‌మావో మాట్లాడుతూ కూలీలకు చట్ట ప్రకారం పని చేసిన 15 రోజుల్లో రావాల్సిన కూలీ డబ్బులు చెల్లించడం లేదన్నారు. పని చేసే ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని,వేసవిలో పని చేసే కూలీలకు సమ్మర్ అలవెన్స్, పేస్లిప్పులు ఇవ్వడం లేదన్నారు.పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీ రేటును రూ.600 చెల్లించాలని, జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలన్నారు. ప్రభుత్వం మారిన కూలీలకు న్యాయం జరగడం లేదన్నారు. నాయకులు గుండ్ర రవీందర్, ఆంజనేయులు, కీసరి స్వామి, గుంటి రాజమల్లు, అంజిరెడ్డి, కళావతి, వెంకటవ్వ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చేర్యాలలో కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

చేర్యాల, మే 22 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం చింతపండు నవీన్ మాట్లాడినట్లు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకులు కొమ్ము నర్సింగరావు, ఆడెపు చంద్రయ్య, పుర్మ ఆగంరెడ్డి, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, భూమిగారి మహేందర్, దాసరి శ్రీకాంత్, నీలం సన్నీ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మద్దూరు(ధూళిమిట్ట), మే 22 : మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకన్న ఒక ప్రకటనలో కోరారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 25వ తేదీలోపు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాలలో ప్రస్తుతం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మొదటి సంవత్సరం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

స్కాలర్ షిప్‌నకు అశ్వంతిక ఎంపిక

అశ్వంతిక

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మే 22 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్ జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎరుకల అశ్వంతిక ఎస్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌నకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం కూర పాటి జగన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినికి నాలుగు సంవత్సరాల పాటు ఒక్కో సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందజేస్తుందన్నారు. అశ్వంతిక స్కాలర్ షిప్‌నకు ఎంపిక కావడంపై ఖాజీపూర్ గ్రామస్తులు విద్యార్థినికి అభినందలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మే 22 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లిలో కుర్మ లచ్చవ్వ ఇటీవల మృతి చెందింది. బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

నేడ